# మనం

అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

ఆదివారం - 23 - మార్చి - 2025 : పేజీలు 8


## భారీ వాయు కాలుష్యం



**పట్టించుకోని అధికారులు..ఆందోళనలో రైతుల**

**డి. హీరేహాల్ మార్చి 22 మనం న్యూస్ :** మండల కేంద్ర సమీపాన యాపిల్ ఫ్యాక్టరీ నుండి వెలువడుతున్న భారీ కాలుష్యంతో రాత్రి సమయంలో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బంది గురవుతున్నామంటూ ఆవేదన వ్యక్తపరిచారు. అదే విధంగా యాపిల్ కర్మాగారం నుండి వెలువడుతున్న వాయు కాలుష్యం

మిగతా 2లో

## అహుడ కొరడా

- అనధికార లేఔట్‌లపై ఉక్కు పాదం..
- చైర్మన్ టిసి వరుణ్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం...
- ఇప్పటికే మూడు లేఔట్లకు నోటీసులు...
- తాజాగా 6 అనధికార లేఔట్లలో రాళ్ల తొలగింపు...
- నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు
- చైర్మన్ టిసి వరుణ్, వైస్ చైర్పర్సన్ శివ నారాయణ శర్మ అల్టిమేటం..



**అనంతపురం మార్చి 22 మనం న్యూస్ :** అహుడ చైర్మన్ టిసి వరుణ్ తన పనితనంలో మరింత వేగంపెంచారు. అహుడఆదాయానికి గండి కొడుతూ... ఎలాంటివసతులు లేకుండా ప్రజలను మభ్యపెడుతూ.. ఏర్పాటు చేసిన అనధికార లేఔట్లపై ఉక్కు పాదం మోపుతున్నారు. గత నెల ఫిబ్రవరి 25న ప్లానింగ్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి,

మిగతా 2లో

### దేశ భవిష్యత్తును నిర్దేశించడంలో

# యువత కీలక పాత్ర పోషిస్తుంది

✦ యువ పార్లమెంట్-2025 కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

*దేశ భవిష్యత్తును నిర్దేశించడంలో యువత కీలక పాత్ర పోషిస్తుందని, రాజకీయాల్లో యువత భాగస్వామ్యం పెరగాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. నగరంలోని రాఘవేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, జె.ఎన్.టి.యు. అనంతపురం సహకారంతో నిర్వహించిన యూత్ పార్లమెంట్-2025 కార్యక్రమం యువతకు రాజకీయాలపై అవగాహన పెంచడానికి, వారి ఆలోచనలను వ్యక్తీకరించడానికి గొప్ప వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమానికి పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దేశంలోని సమస్యలపై అవగాహన పెంచుకొని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని యువతకు సూచించారు.*




**అనంతపురం, మార్చి 22 మనంబ్యూరో :** ఈ యూత్ పార్లమెంట్ ద్వారా యువతకు నాయకత్వ లక్షణాలు, వాదన నైపుణ్యాలు, ప్రజాస్వామ్య విలువలు అలవడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై. పద్మనాభ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ జె. రవీంద్ర రెడ్డి,జె.ఎన్.టి.యు.వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్‌హెచ్.సుదర్శన్‌రావు,జె.ఎన్. టి.యు. ఎన్.ఎస్.ఎస్. కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. శారద, బీజేపీ యువ నాయకుడు టి. సూర్యప్రకాష్, బిసాటి భారత్ మై భారత్ రాష్ట్ర కో-ఆర్డినేటర్, ఎన్.వై.కె.ఎస్. ప్రోగ్రామ్ ఇంచార్జ్ శ్రీనివాస్, అకాడమిక్ ఆఫీసర్‌వినోద్‌కుమార్,అకాడమిక్ డైరెక్టర్ ఉమా మహేశ్వర రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రాఘవేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, జె.ఎన్.టి.యు. అనంతపూర్ సంస్థలను అతిథులు అభినందించారు.







## పేద ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించేందుకు పాటు పడాలి

- ప్రభుత్వానికి మంచి పేరు తీసుకునిరావాలి
- ఎమ్మెల్యే ఎంఎస్ రాజు
- నియోజకవర్గస్థాయి రెవెన్యూ అధికారులు సిబ్బందితో సమీక్షా సమావేశం



మిగతా 2లో

**మడకశిర, మార్చి 22, మనంన్యూస్:** పేదప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాల్సిందిగా ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యులు ఎంఎస్ తెలిపారు. మడకశిర పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో శనివారం నియోజక వర్గంలోని 5మండలాలకు చెందిన రెవెన్యూ అధికారులు, సిబ్బందిలతో ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి లతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపార్టీలకతీతంగా పేదలకు ఇళ్ల మంజూరు చేయాలన్నారు. పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణికి చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులను సతాయించకుండా వారి పనులు చేసే

## ప్రతి నీటి బొట్టు ఒడిసి పట్టాలి

- ఐదు ఎకరాలలోపల ఉన్నటువంటి ప్రతి రైతు ఫారం పాండ్ ఏర్పాటు చేసుకోవాలి
- లక్ష్యాలను చేరుకునే విధంగా అధికారులు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



మిగతా 2లో

## ప్రజలకు ఉపయోగపడని నీళ్ల ట్యాంక్లు ఎందుకు..?

- నిరుపయోగంగా నీటి ట్యాంకులు... ▪ దాహార్తిని తీర్చండి అంటే తిరగబడిన - ఎం.ఈ ▪ కౌన్సిలర్ పై కమిషనర్ ఫైర్..

**గుంతకల్లు మార్చి 22 మనంన్యూస్ :** గుంతకల్లు పట్టణ ప్రాంతాల్లో పలుచోట్ల నీటి సమస్యతో ప్రజలు సతమతమౌతున్నారు. ఆ నీటి ఇక్కట్లు తీర్చేందుకు ప్రతుత ప్రభుత్వం అత్యవసర నీళ్ల ట్యాంకర్లను ప్రజలకు నీటి దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసింది. అయితే గుంతకల్లు పట్టణంలో నీళ్ల ట్యాంకర్లను దిస్టిబొమ్మల్లా ట్యాంకర్లను మున్సిపల్ కమిషనర్ ,మున్సిపల్ ఇంజనీర్ లు నిరుపయోగంగా పెట్టుకున్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన ట్యాంకులు పట్టణంలో పేరుకే నీళ్ళట్యాంకు ఉపయోగం లేకుండా దర్శనమిస్తున్నాయి.. గుంతకల్లు పట్టణంలో మంచినీటి సరఫరా ఉన్న వార్డులో కొన్ని ఇల్లకు పబ్లిక్ కొలాయిలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే అంతకు ముందు చేసిన మున్సిపల్ కమిషినర్ ఉన్న సమయంలో బాగానే నీటి సరఫరా చేశారు. పట్టణంలోని పలుచోట్ల వార్డులలో ట్యాంకులు వాడకంలోకి తేకుండా వాటిని నిరుపయోగంగా వదిలేశారు. పట్టణంలోలక్షలు నిధులు కేటాయించి పైపులైన్లు వేశారు. అయితే వార్డులలో నీటిని వదిలిన

మిగతా 2లో



# అహుడ కొరడా

అనధికార లేఔట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలోనే ప్రత్యేకంగా ఏర్పడిన మూడు బృందాలు అహుడ పరిధిలోని 13 నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నాయి. మార్చి 7వ తేదీ కందుకూరు ఎంఐజి లేఅవుట్ సమీపంలో అనాధికారికంగా వేసిన మూడు లేఔట్లలో రాళ్లు తొలగించి నోటీసులు జారీ చేశారు. తాజాగా శనివారం కమ్మూరు గ్రామంలోని హిబా టౌన్షిప్ లేఅవుట్ సర్వేనెంబర్ 500, బ్రాహ్మణపల్లి సంసిద్ధి లేఅవుట్ సర్వే నంబర్ 117, అదేవిధంగా కమ్మూరు గ్రామంలోని సర్వేనెంబర్ 561, సర్వేనెంబర్ 555, సర్వేనెంబర్ 504, సర్వే నంబర్ 498లో వేసిన అనధికార లేఔట్లలో ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్, జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ హరీష్ చౌదరి, స్థానిక సిబ్బంది, బ్రాహ్మణపల్లి పంచాయతీ కార్యదర్శి హరినాథ్ లు రాళ్లను తొలగించారు. ఆయా పంచాయతీల కార్యదర్శులు వెంటనే అనధికార లేఔట్ లో వేసిన యజమానులకు నోటీసులు జారీ చేయాలని, ఎలాంటి భవన నిర్మాణాలకు అనుమతి ఇవ్వకూడదని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ టిసి వరుణ్ మాట్లాడుతూఅహుడ పరిధిలో అనధికార లేఔట్లు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు సకల వసతులు కల్పించి అన్ని అనుమతులు తీసుకోవాలని, నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని చైర్మన్ టి సి వరుణ్, వైస్ చైర్ పర్సన్ శివ నారాయణ శర్మ అల్టిమేటం జారీ చేశారు.

## పేద ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించేందుకు పాటు పడాలి

గుణంతో పాటు పడాల్సిందిగా ఆయన తెలిపారు. ఎవరైనా సరేనిర్లక్ష్యం వహిస్తే మాత్రం అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.నియోజక వర్గంలోఇల్లులేని దళితుడు ఉండకూడదన్నారు. శ్మశానం లేని గ్రామం కూడా ఉండకూడదన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి అదేవిధంగా బీసీల్లో కూడా అత్యధికంగా పేదవారు ఉన్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇవ్వాల్సిందేనని ఆయన అధికారులకు తేల్చిచెప్పారు.ముఖ్యంగా గ్రామాల్లో పేదలకు పొజిషన్ సర్టిఫికెట్ జారీ విషయంలో వీఆర్ఓలు నిజాయితీగా పని చేయాలన్నారు. ఇళ్ల మంజూరు విషయంలో ఎవరైనా పేదల దగ్గర డబ్బులు వసూలు చేస్తే మాత్రం అలాంటివారు ఎంతటి వారైనను సరే ఉపేక్షించే ప్రసక్తే ఉండదని ఆయన తేల్చి చెప్పారు. ఇంటి నివేశ స్థలం పట్టాలు లేని ప్రతి పేదవాడికి పొజిషన్ ధ్రువీకరణ పత్రం ఇచ్చితీరల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది పేదలపట్ల మానవతా దృష్టితో ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా ఇళ్ల పట్టాలు ఇచ్చి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టనున్న పేదల సొంతింటి కలను నెరవేర్చడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు కరుణాకర్, సుబ్బారావు, లక్ష్మీ నరసింహం,షేక్షావలి డెప్యూటీ తహసీల్దార్లు మారుతి ప్రకాష్, కళ్యాణ్ చక్రవర్తి, భాగ్యలక్ష్మి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, విన్సెంట్ పాల్,గిరియప్ప,నియోజకవర్గంలోని విఆర్ఓలు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వాయు కాలుష్యం



నుండి పంట పొలాలు మీద దుమ్ము ధూళి కలుషిత వాయువుల నుండి అధిక మొత్తంలో పంట నష్టపోతున్నామంటూ రైతులు ఆవేదన చెందు తున్నారు.అరకొర నష్టపరిహారం చెలించడంతో పెట్టిన పెట్టుబడి కూడా రాకపోవడం తో రైతులు అప్పుల భాదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు.కర్మాగార యజమానులు వారిని ప్రశ్నించే నాథుడే లేరనే ధీమాతో నిబంధనలను తుంగలో తొక్కి ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలుష్యాన్ని అరికట్టే దిశగా పనిచేయాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున కాలుష్యం జరుగు తున్న అధికారులు పట్టించుకోకపోవడంపై ఆంతర్యమేమిటని ప్రజలు ప్రశ్ని స్తున్నారు. ఇప్పటికే పలుపత్రికల్లో ప్రచురించిన అరికట్టాల్సిన అధికారులు వారిచ్చిన మామూలు మత్తులో ఉన్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.ఈ నేపథ్యంలో వాయువులో కలుషితమై దుమ్ము ధూళితో కలుషితమై రాత్రి సమయంలో గ్రామంలో మిద్దెల మీద మేడల మీద నిద్రించుటకు భయపడు తున్నామంటూ ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బ్రతుకుతున్నారు.ఇంత జరుగుతున్న నిఘా ఉంచాల్సిన పొల్యూషన్ అధికారులు,రెవెన్యూ అధికారులు చుట్టము చూపుతో మామూలు మత్తుకు అలవాటు పడి నిర్లక్ష్యం వ్యవహారి స్తున్న తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాలుష్య నివారణ అధికారులు చట్టం చూపుగా కాకుండా మామూలు మత్తుకు అలవాటు పడకుండా ప్రజల ఆరోగ్య దృష్టిగా రైతు పంటల దృష్టి ప్రజల పట్ల రైతుల పట్ల వారి భద్రతపై తగు చర్యలు చేపట్టి కాలుష్య నియంత్రణకై కృషి చేయాలని అక్కడి ప్రజలు కోరుచున్నారు. కావున ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి ప్రజల పట్ల రైతుల పట్ల ఆరోగ్యం రైతు పంట నష్టపోకుండా తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరారు ఈ నిర్లక్షణ ధోరణికి చరమగీతం పాడాలని ప్రజలు కోరుచున్నారు.

# కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ



**కణేకల్ మార్చి 22 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామ సమీపాన కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆ విద్యాలయ ఎస్ఓ మంజుళ ఓ ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 352 కేజీబీవిల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6,11 తరగతుల్లో ప్రవేశాల కొరకు,7,8,9,10,12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కొరకు బాలికలు ఆన్లైన్ ధరఖాస్తుల స్వీకరణ ఈ నెల 22 నుండి ఏప్రిల్ 11 వరకు అందు బాటులో ఉంటుంది. కావున బాలికలు, అనాధలు బడి బయట పిల్లలు పేదలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దారిద్ర రేఖకు దిగువన ఉన్న బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వెబ్సైట్ https:apkgbv.apcfss.inద్వారా దరఖాస్తు చేసు కోవాలని సూచించారు.ఎంపికైన వారికి ఫోన్ ద్వారా సమాచారం చేరుతుంది.అలాగే మా పాఠశాల నోటీస్ బోర్డు యందు చూసుకునే వెసులుబాటు కలదు.కావున ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆధార్ కార్డులు, విద్యార్థి పాస్ ఫోటో, ప్రొవిజినల్ స్టడీ, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం చిరునామతో కూడిన మొబైల్ నెంబర్ తప్పక ఆన్లైన్ లో జతపరిచి ఈ అవకాశాన్ని తప్పకుండా సద్దినగపరుచుకోవాలని ఆమె తెలిపారు. ఏమైనా సమస్యలు సందేహాల కొరకు 70751 59996,70750 39990 నెంబర్లను సంప్రదించవచ్చునని తెలిపారు.

# కేజీబీవీలో చేరేందుకు ఆన్లైన్ లోనే దరఖాస్తులు చేసుకోవాలి

కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ సువర్ణ

**చెన్నేకొత్తపల్లి మార్చి 22 మనంన్యూస్:** మండల కేంద్రంలోని ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు 2025-26 వ సంవత్సరం ఆరవ తరగతి మరియు ఇంటర్ ప్రవేశాలకు ఆన్లైన్లోనే దరఖాస్తులు చేసుకోవాలని కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ సువర్ణ ఒక ప్రకటన తెలిపారు. మార్చి నెల 22వ తేదీ నుండి ఏప్రిల్ నెల 11వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు. ఆరవ తరగతి ఇంటర్ ప్రవేశాలతో పాటు 7,8,9వ తరగతులలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు చేసుకోవాలని విద్యార్థినిల తల్లిదండ్రులకు సూచించారు. ఇంటర్ ఎంపీసీ గ్రూప్ మాత్రమే ప్రవేశాలు కలవు అని తెలిపారు. అనాథ, బడి బయట పిల్లలు, బడి మానేసిన విద్యార్థినీలు, పేద, ఎస్సీ, ఎస్ టి, బిసి, మైనారిటీ, దారిద్ర రేఖకు దిగువన ఉన్నబాలికలుమాత్రమే ప్రవేశాలకు అర్హులు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణించబడతాయని తెలిపారు. ఈ దరఖాస్తులు https:// apkgbv. apcfss.in/ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలనితెలిపారు.విద్యాఅర్హతపొందిఎంపికైన విద్యార్థులకుఫోన్మెసేజ్ద్వారాసమాచారంఅం దించబడుతుంది.సంబంధితపాఠశాల నోటిఫికే షన్ బోర్డులో నేరుగా చూడవచ్చు అనితెలియ జేశా రువివరాలకు టోల్ఫ్రీ నెంబర్ 18004258 599 నో సంప్రదించాలనిపాఠశాలప్రిన్సిపల్ సువర్ణ సూచించారు.




# ప్రతి నీటి బొట్టు ఒడిసి పట్టాలి

**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 22 మనం న్యూస్** : ఐదు ఎకరాల లోపల ఉన్నటువంటి ప్రతి రైతు ఫారం పాండ్ ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ జల దినోత్సవంలో భాగంగా శనివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూడేరు మండలం చోళ సముద్రం గ్రామానికి చెందిన రైతు ఎర్రిస్వామి పొలంలో ఫారం పాండ్ ఏర్పాటుకు సంబంధించి భూమి పూజ పనులను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. చోళ సముద్రం గ్రామానికి గాను మొత్తం 21 ఫారం పాండ్ లకు అనుమతి లభించాయని, వీటిలో మూడు పనులను పూర్తి చేయడం జరిగిందని, 7 పనులు వివిధ దశలలో పనులు జరుగుతున్నాయని, 11 పనులను ప్రారంభించవలసి ఉన్నాయని తెలిపారు. ఐదు ఎకరాల లోపల ఉన్న వంటి ప్రతి రైతు ఫారం ఫండ్స్ ను ఏర్పాటు చేసుకోవాలని, అదే ఆ విధంగా ప్రతి రైతుకు అవగాహన కల్పించి వారి ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. అంతేకాకుండా 5 ఎకరాల కంటే తక్కువ ఉన్న వారికి కూడా ఫారం పాండ్స్ ఏర్పాటకు ముందుకు వస్తే వారు ఏర్పాటు చేసుకునే దానికి వీలుగా అనుమతులు తీసుకొని ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. అక్కడ ఉన్నటువంటి రైతులతో దీనివల్ల ఉపయోగాలు ఏ విధంగా ఉంటాయి వారి అభిప్రాయాలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ విషయమై రైతులు మాట్లాడుతూ ఈ ప్రాంతమంతా పల్లపు ప్రాంతం కావడం వర్షాకాలంలో వర్షపునీరు వృధాగా పోకుండా నీటి నిలువలు చేయుటకు ఉపయోగ పడుతుందని, అలాగే బోర్లలో నీటి శాతం వృద్ధి బోర్లు రీఛార్జ్ అయ్యేందుకు ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ కలిసి ప్రజల్లో అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ ఉపయోగించుకునే విధంగా చూడాలని, ప్రతి నీటి బొట్టును వృధా కాకుండా ఒడిసిపట్టి వినియోగించుకునే విధంగా చూడాలని, ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేసుకునే విధంగా అధికారులంతా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్, డ్వామా పీడీ సలీమ్ భాష, తహసిల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీవో కుళాయి స్వామి, ఈఓఆర్డి రాధాకృష్ణ, ఏపీఓ తులసి ప్రసాద్, సెక్రటరీ సుభాషిని, సర్పంచ్ రమాదేవి, మండల కన్వీనర్ మురళి,తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉపయోగపడని నీళ్ల ట్యాంక్లు ఎందుకు..?

మొదటిపేజీ తరువాయి...

వెంటనే దాని నుంచిఒక్కగంటసేపుకూడానీటి సరఫరా జరగడం లేదు.ప్రస్తుతం పట్టణంలోని అన్ని వార్డులలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దీంతో పట్టణంలో ఎన్నో కుటుంబాలు నీటికి అల్లాడుతున్నారు.పట్టణంలో అన్ని వార్డులలో నీటి కొలాయిలు ఉన్నా ఎక్కువగా ట్యాంకర్లపై ఆధారపడు తున్నారు. అత్యవసర సమయానికి నీటి ట్యాంకర్లను పంపించకుండా మున్సిపాల్ అధికారులు నిర్లక్ష్యం చేస్తుంనందున గుంతకల్లు పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వేసవి కాలంలో తాగునీటి సమస్యలు ఏర్పడినందున మున్సిపాల్ అధికారులు పట్టణంలో ట్యాంకుల ద్వారా అరకొర అయినా నీటిని సరఫరా చేయాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా టిడిపి కౌన్సిలర్లు, వైసిపి కౌన్సిలర్లు ఈ కమిషనర్ ఎం.ఈ ఇద్దరు కలిసి డబ్బులు ఇస్తే నీటిని పంపిస్తాము లేకుంటే లేదని చెప్పినట్లు కౌన్సిలర్లు బాధను వ్యక్తం చేశారు. ఇలా అనేక విషయాల్లో మున్సిపల్ కమిషనర్ చెయ్యి చాపుతున్నట్లు ప్రజల్లో,వార్డు కౌన్సిలర్లలో చర్చలు వెల్లువెతాయి. ఈ విషయంపై కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఇంజనీర్ ,టౌన్ ప్లానింగ్ ఏసిపి ల పై కౌన్సిలర్లు అందరూ తీవ్రస్థాయిలో చర్చలు జరిపే ఉద్దేశం ఉన్నట్లు సమాచారం..

7వ వార్డు కౌన్సిలర్ లింగన్న వివరణ...అసలే వేసవికాలం ఎండలకు త్రాగునీటి సమస్య అధికంగా ఉందని ఏడవ వార్డు లో ఐదు రోజులకు ఒకసారి నీరు రావడంతో వార్డులో ప్రజలు నీటి సమస్య ఎదుర్కోవడంతో వార్డులో త్రాగునీటి ఎద్దడి ఉందని వార్డులో త్రాగునీటి ట్యాంకుల ద్వారా అందించండి అని మున్సిపల్ అధికారులకు వేడుకున్నా ఏమాత్రం పట్టించుకోకపోవడంతో నేరుగా మున్సిపల్ కమిషనర్ దగ్గరకు వెళ్లి వార్డ్ లో ఉన్నటువంటి నీటి సమస్యపై చర్చించగా కమిషినర్ , ఎం ఈ నీటిని అందించలేమని దురుసుగా ప్రవర్తించి కౌన్సిలర్ అని చూడకుండా నాపై అనుచిత పదజలాలతో తిరగబడ్డారని కౌన్సిలర్ లింగన్న తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మండలంలోని నిరుపయోగంగా ఉన్న ట్యాంకులను ప్రజల దాహార్తిని తీర్చేంకు వినియోగంలోకి తీసుకొచ్చి తాగునీటి కష్టాలు తీర్చాలని ప్రజలు ,వార్డు కౌన్సిలర్ లు కోరుతున్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం ఉన్నతమైన భావాలు పెంపొందించడానికి చక్కటి మార్గం

– డియస్ పి మహేష్



**హిందూపురంటౌన్ మార్చి 22 మనం న్యూస్:** స్థానిక పట్టణ పరిధిలోని సప్తగిరి ఎంబీఏ - ఎంసీఏ కళాశాలలో ప్రిన్సిపల్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శనివారం మేనేజ్మెంట్ ఫెస్టివల్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఎస్పి మహేష్, హిందూపురం మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మహేష్ మాట్లాడుతూ విద్యార్థి జీవితం క్రమశిక్షణతో కూడి ఉండాలన్నారు.క్రమ శిక్షణతోనే చక్కటి విద్యాభ్యాసం అలవడుతుంద న్నారు.విద్యాభ్యాసన సమయంలో ఇతర విష యాలపై మనసు మళ్లించరాదన్నారు. అప్పుడే ప్రతి విద్యార్థి సమాజంలో ఉన్నత వ్యక్తిగా జీవిస్తార న్నారు. చైర్మన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన భవిష్యత్తును గుర్తించుకొని విద్యను అభ్యసించాలన్నారు. ఉన్నతమైన ఆశయాలతో విద్యను అభ్యసించిన రోజున సమాజంలో ఉత్తమ పౌరుడుగా గుర్తింపబడతారన్నారు. ప్రతి విద్యార్థి దేశాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రత్యేక అధికారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎంబీఏ,ఎంసీఏ కోర్సులు జీవిత గమ్యాన్ని నిర్దేశిస్తాయన్నారు. ఈ కోర్సుల్లో చదువుతో పాటు మెళుకువలను నేర్చుకోవాలన్నారు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులు కొన్ని మెలకువలు పాటిస్తే ఉద్యోగ అవకాశాలు మన వద్దకే వస్తాయన్నారు. రాబోవు తరానికి ఆదర్శప్రాయంగా నిలవాలని సూచించారు. ఎంబీఏ,ఎంసీఏ ఉత్తీర్ణులైన తర్వాత ఏదో ఒక ఉద్యోగంలో చేరి భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి,కళాశాల పాలనాధికారి గంగిరెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# హజ్ యాత్రపై కూటమి ప్రభుత్వం కక్ష సాదింపు

## ప్రభుత్వంపై మండిపడ్డ సమన్వయకర్త దీపికమ్మ



**హిందూపురం మార్చి 22 మనంన్యూస్ :** హాజ్ యాత్రపై కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న విదాలాలపై వైసిపి సమన్వయ కర్త దీపిక మండి పడ్డారు.ఈ సందర్భంగా దీపికమ్మ శనివారం మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అనంతపురం ఉమ్మడి జిల్లాకు 2500 మందికి హాజ్ యాత్రకు అనుమతులు ఇస్తుంటే కూటమి ప్రభుత్వం ప్రస్తుతం 97 మందికి మాత్రమే హాజ్ యాత్రకు అనుమతినివ్వడం చంద్రబాబుకు మైనార్టీలపై ఉన్న కపట ప్రేమకు నిదర్శనమని అన్నారు.హజ్ యాత్రికులకు పడుతున్న అదనపు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేలా ఒకే ఒక్క రోజులో జీవో ఇచ్చిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిది యని గుర్తు చేసుకున్నారు.ఎన్నికల్లో ఈవీఎంలతో గెలిచిన తనకు ప్రజలతో పనేంటని మైనార్టీ సోదరులకు చంద్రబాబు అన్యాయం చేస్తున్నాడనిహజ్ యాత్ర ఎంబర్ కేషన్ పాయింట్ ను రాష్ట్రంలో లేకుండా చేయాలనికూటమి ప్రభుత్వం చేస్తోంది దీన్ని వైసిపి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.కార్యక్రమంలోవైసిపినాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 4న మండల యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**సోమందేపల్లి టౌన్ మార్చ్ 22 మనంన్యూస్ :** రాజకీయంగా, ఆర్థికంగా,విద్యాపరంగా అన్ని రకాలుగా వెనుకబడినయాదవ కులస్తుల ఐక్యత కోసం, కుల అభివృద్ధి కోసం ఏప్రిల్ 4 న నూతన మండల యాదవ సంఘం కమిటీ ఎన్నికలు ఉంటాయని యాదవ్ సంగం నాయకులు పేర్కొన్నారు. శనివారం స్థానిక పాత ఊరిలోని కాల్ అమ్మ కాలమ్మ గుడి వద్ద యాదవ కులస్తులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2008న వేణు మాధవ యాదవ వెల్ఫేర్ సొసైటీ సంగం నామకరణంతో సంఘంఏర్పాటుచేయడంజరిగిందన్నారు.అయితేగతంలో చేర్పులు మార్పులతో కమిటీ ముందుకు సాగుతూగత రెండు సంవత్సరాల కాల పరిమితికి కమిటీ ఎన్నుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆ కమిటీని రద్దు పరచుకుంటూ నూతన కమిటీ ఎన్నికకు చర్చలు జరిపినట్లు తెలిపారు.ఏప్రిల్ 4న నూతన వేణుమాధవ్ వెల్ఫేర్ సొసైటీ సంఘం ఎన్నిక జరుగుతుందని యాదవ సంఘం నాయకులు తెలియజేశారు.ఈ సమావేశానికి మండలంలోని ప్రతి ఒక్క యాదవ కులస్తుడు హాజరుకావాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు జి మహేష్ యాదవ్, జిపి నర సింహ యాదవ్, శివశంకర్ యాదవ్, హరికృష్ణ యాదవ్, ఏజీ నరసింహులు యాదవ్ ,శ్రీనివాస్ యాదవ్, ఉపేంద్ర యాదవ్, రమేష్ యాదవ్, నాగరాజ్ యాదవ్,రాజగోపాల్యాదవ్, గోపాల్ యాదవ్, మైలారి యాదవ్, ఈశ్వరప్ప యాదవ్,అంజియాదవ్,ఓబులేష్యాదవ్,మురళి యాదవ్ ,ఈశ్వరప్ప యాదవ్, భద్రి యాదవ్, నరేష్ కుమార్ యాదవ్, గోపాల్ యాదవ్, పాల్గొన్నారు

# సమయపాలన పాటించని పాఠశాలపై చర్యలు తీసుకోవాలని వినతి



**హిందూపురం మార్చి 22 మనంన్యూస్ :** హిందూపూర్ రూరల్ గుడ్డంపల్లి సమీపంలో ఉన్న ఉషోదయ ప్రైవేట్ పాఠశాల నిర్వహణలో సమయపాలన పాటించకుండా నిబంధన తుంగలో తొక్కుతున్నారని ఆ పాఠశాల పట్ట చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంఈఓ గంగప్పకు వినతిపత్రం సమర్పించిన ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు నరసింహమూర్తి, చంద్రశేఖర్, నందీష్ఈ సందర్భంగా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈనెల 15 నుండి ఒంటిపూట బడలు నిర్వహిస్తున్నారు అయితే ఉషోదయ ప్రైవేట్ పాఠశాలఅందుకు విరుద్ధంగా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు తరగతులునిర్వహిస్తుండడంతోపిల్లలుకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని వినతిలో పేర్కొన్నారు, ఉషోదయ పాఠశాల సమయపాలన పాటించుకుంటే విద్యార్థిసంఘాలఆధ్వర్యంలోఆందోళనచేపడుతామనివినతిలో హెచ్చరించారు.

# శివాలయానికి రెండు ఎకరాల భూమి విరాళం

**సింగనమల మార్చి 22 మనంన్యూస్ :** శింగనమల మండలం నాగుల గుడ్డం గ్రామంలో పురాతన శివాలయం నిర్మాణం కోసం111016 రూపాయలు విరాళాలు అందజేసిన బీరే గురు ప్రసాద్ నాయుడు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన బీరేగురు ప్రసాద్ తన చిన్ననాటి నుంచి శివాలయం గురించి ఎంతో గొప్పగా కథలు కథలుగా చెపుతున్నారని అలాంటి గుడి నిర్మాణానికి విరాళాలు అంద జేయడం తనకెంతో సంతోషంగా ఉందని అన్నారు అనాది కాలంగా ప్రసిద్ధిగాంచిన శివాలయము శిథిలమై ఉన్నదని గ్రామ పెద్దల సమక్షంలో నేడు గుడి నిర్మాణం పనులు జరపడం గ్రామానికి ఎంతో మంచి జరుగుతుంది అన్నారు అలానే తమ గ్రామ



ప్రజలు పూర్వం నిత్యం పూజలు శివాలయం లో జరిపే వారిని గ్రామంలో చర్చించుకునే వారని తెలిపారు గుడి నిర్మాణానికి దాతలు ఎవరైనా ఉంటే గ్రామ పెద్దలను సంప్రదించి గుడి నిర్మాణ పనులకు విరాళాలు అందజేయవలసినదిగా తెలిపారు.అలానే ఈ 111016రూపాయలుతన తండ్రి సూర్యనారాయణ నాయుడు అన్న శ్రీనివాసులు నాయుడు వారి పేరుమీద గుడికి విరాళాలు ఇస్తున్నట్లు తెలిపారు. అలానే శివాలయముకు రెండు ఎకరాలు భూమి మీ విరాళంగా దాతలు నాగులగుడ్డం గ్రామానికి చెందిన ఆదేన్నమరియు సూర్యనారాయణ వారికున్న భూమిలో అదేన్న ఒక ఎకరా భూమి మరో ఎకరా భూమి సూర్యనారాయణ ఇస్తున్నట్లు తెలిపారు. పురాతన శివాలయ నిర్మాణానికి తమ వంతు సహాయంగా భూమిని విరాళంగా ఇవ్వడం తమకు తమ కుటుంబనికి మంచి చెరగాలని ఆ పరమశివుడి పేరు మీద భూమిని విరాళంగా ఇస్తున్నట్లుతెలిపారు. ఈకార్యక్రమంలో నాగుల గుడ్డం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# గుమ్మేపల్లిలో ఫారం ఫండ్‌కు భూమి పూజ చేసిన డేగల కృష్ణమూర్తి

**సింగనమల మార్చి 22 మనంన్యూస్ :** సింగనమలమండలం గుమ్మేపల్లి గ్రామంలో ఫారం ఫండ్ భూమి పూజ కార్యక్రమము రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల ఫారం ఫండ్ భూమి పూజ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సింగనమల గౌరవ శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ మరియు పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆదేశానుసారం సింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో ఫారం పండు భూమి పూజ కార్యక్రమములో సర్పంచ్ డేగల లలితమ్మ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ మోహన్ తెలుగుదేశం నాయకులు డేగల శ్రీనివాసులు బాలిరెడ్డి మల్లికార్జున శివయ్య ఎర్రిస్వామి బండి ఎర్రిస్వామి వడ్డే రామాంజనేయులు సురేంద్ర ఓబిలేసు కురుబ నల్లప్ప డిస్ అది ఓబిలేసు వెంకటేష్ లక్షమయ్య డేగల కిరణ్ ఓబయ్య ఉపాధి హామీ కూలీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదంపై పాలాభిషేకం



**ఓడిచెరువు, మార్చి 22, మనంన్యూస్:** మూడు దశాబ్దాల మాదిగల చిరకా ల స్వప్నం ఎస్సీ వర్గీకరణ ను కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం చేసి ఆమోదం తెలిపినందుకు శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్లో కూటమి నేతలకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు ఎమ్మార్పీఎస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లక్ష్మన్న భావన్న రమణ, కత్తి ఆనంద్ తదితరులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి నేడు ఆ హామీని నెరవేర్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.మాదిగల చిరకాలవాంఛను నెరవేర్చినందుకు చట్టసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ కు పాలాభిషేకంనిర్వహించికృతజ్ఞతను చాటుకుంటు న్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులుపలకగంగన్న శ్రీనివాసులు ఎర్రదొడ్డప్ప కిష్టప్ప ఎర్రదొడ్డి లక్ష్మీపతి చౌడప్ప రామాంజి డప్పు నరేష్ మేస్త్రి నరసింహులు నవాబు కోట రమణ ఎమ్మార్పీ నరసింహులు నారప్ప గారి పల్లి వెంకటేష్ జయరాం తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు నేలకొరిగిన చేతికివచ్చిన పంట



**తనకల్లు మర్చి 22 మనంన్యూస్ :** తనకల్లు మండలం కేంద్రంలోని తారకరామ నగర్ కు చెందిన ఎగవిండ్ల ఆంజనేయులుఅనే రైతు మొక్కజొన్న పంటను సాగు చేశాడు రాత్రింపగుళ్ళు శ్రమించి పంట చేతికొచ్చే సమ యానికి శనివారం కురిసిన అకాల వర్షంతో గాలి వాన సృష్టించి బీభత్సంతో పంట మొత్తం నేల కొరిగిందని, కుటుంబం అంత కస్టపడి పెట్టుకున్న పంట నష్టపోవడంతో దిక్కుతోచన స్థితిలో ఉన్నామని పూర్తి విచారణ చేసి మా కుటుంబాన్ని ఆదుకోవాలని మండల వ్యవసాయ అధికారులు తక్షణం స్పందించి పంటను పరిశీలించి నష్టపరిహారం అందించాలని రైతు కోరారు.

## ఈనెల 31వ తేదీలోపు రేషన్ కార్డు దారులు ఈ కేవైసీ చేయించుకోవాలి

### తహశీల్దార్ ఈరమ్మ



**గార్లదిన్నె మార్చి 22 మనంన్యూస్ :** గార్లదిన్నె మండలంలోని అన్ని గ్రామాల రేషన్ కార్డుదారులు ఈనెల 31వ తేదీలోపు చేయించుకోవాలని తహశీల్దార్ ఈరమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కేవైసీరేషన్ కార్డు లోని కొంత మంది సభ్యులందరూ ఈ నెల 31వ తేది లోపు ఈ కేవైసీ చేయించు కోవాలని అనంతపురము సంయుక్త కలెక్టర్ వారు సూచించారు. రైస్ కార్డ్స్ కు సంబంధించి 6528 మంది సభ్యులు ఇప్పటికీ ఈ కేవైసీ చేయి ంచుకోలేదని ఈ కేవైసీ చేయించుకున్న వారికి మాత్రమే ఏప్రిల్‌లో నిత్యా వసర సరుకులు అందుతాయన్నారు. ఈ కేవైసీ చేయించుకోని వారి జాబి తా సంబంధిత గ్రామ చౌకధరల దుకాణపు డీలరు, సచివాలయ గ్రామ రెవెన్యూ అధికారి, సిఎస్‌డిటి వద్ద ఉంటుంది. వారిని సంప్రదించి, సంబం ధిత గ్రామ చౌక ధాన్యపు దుకాణపు డీలరు వద్ద గల ఈపాస్ యంత్రం లో వేలిముద్ర ద్వారా గ్రామా సచివాలయ మొబైల్ యాప్ నందు ఈ కేవైసీ నమోదుతప్పకుండాచేసుకోవాలిఅని మండల తహసిల్దార్ ఈరమ్మ తెలిపారు

## ప్రభుత్వ భూములను కాపాడుకుందాం

### ప్రభుత్వ భూములు రక్షిద్దాం ఎమ్మార్వో దేవేంద్ర నాయక్



**నంబులపూలకుంట మార్చి22 మనంన్యూస్** : మండల కేంద్రంలో ఎమ్మా ర్వో కార్యాలయం వద్ద ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మండల అధికారులతో ఎమ్మార్వో దేవేంద్ర నాయ క్ సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఎమ్మార్వో దేవేంద్ర నాయక్ మాట్లాడుతూ, మండల కేంద్రం పరిధిలో ప్రభుత్వ భూములు, ఇరిగేషన్ భూములు, అటవి శాఖ భూములు, అక్రమానికి గురైన భూములు గుర్తించి ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములు కాపాడుకోవడమే ముఖ్య ఉద్దేశం ఈ ప్రభుత్వ భూములుకాపాడుకుంటే భవిష్యత్ అవసరాలకు ఉపయోగకరంగా ఉంటుంది .అందుకుగానుమండలస్థాయిఅధికారులందరూ ఉమ్మడిగా త్వరలో పర్యవేక్షణ చేపడతామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై వలి భాష, మాధవ రెడ్డి, ఇరిగేషన్ అధికారి మహేష్, సర్వేర్లు వీఆర్వోలు రైతులు పాల్గొన్నారు

## గుర్తు తెలియని వ్యక్తి అనుమానస్పద మృతి



**పరిగి మార్చి 22 మనంన్యూస్** : పెనుకొండ నియోజక వర్గం పరిదిలో పరిగి మండల కేంద్రంలోని జయమంగలి నదిలో శనివారం కర్ణాటక రాష్ట్రం యశ్వంత్పూర్‌కుచెందిన జగదీష్ (27) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటనచోటచేసుకుంది. మృతుడిసమీపంలో కూల్ డ్రింక్ బాటిల్, పురుగుల మందు బాటిల్ ఉన్నందున పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చునని పోలీసులప్రాథమికనిర్ధారణకువచ్చినట్లు సమాచారం. కుటుంబ కలహాలతోఆత్మహత్యచేసుకున్నట్లుసమాచారం. పరిగిఎస్సై జి.రంగడు యాదవ్ కేసునమోదుచేసుకునిదర్యాప్తు చేస్తున్నారు. పూర్తీ వివరాలు తెలియాల్సి వుంది.

# చంద్రబాబు, లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం

### - శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతికి ఆహ్వానం - ఎమ్మెల్యే ఎంపి మాజీ ఎమ్మెల్సీలకు ఘన సన్మానం





**మడకశిర, మార్చి 22,మనంన్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర విద్యా, ఐటి శాఖలమంత్రినారాలోకేష్ చిత్రపటాలకు పాలాభిషే కం చేసారు. మడకశిర పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో శనివారం మడకశిర నియోజకవర్గం మీ సేవా కేంద్రాల ఆధ్వర్యంలో సిఎం, మంత్రి చిత్రప టాలకుఎమ్మెల్యేఎంఎస్‌రాజు,ఎంపి బికె పార్ధసారథి, మాజీ ఎమ్మెల్సీతదితరులు కలసి పాలాభిషేకం చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్వహిస్తున్న మీ సేవా కేంద్రాలకు పూర్వవైభవంతీసుకొస్తామని, మీ సేవా కేంద్రాలలో ప్రజలకు కావాల్సిన అన్ని సేవలు అందేవిదంగా అవకాశంకల్పిస్తామనిఅసెంబ్లీలోజరిగిన సమావేశా ల్లో ఏకగ్రీవతీర్మానం చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ నేపథ్యంలో సిఎం, మంత్రిల చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి వారికి కృత్ఞతలు తెలిజేశారు. అదేవిందంగానేడుఆదివారం మడకశిర పట్టణంలోని శ్రీ సాయిబాబా సన్నిదానంలో జరిగే శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు హాజరు కావాల్సిందిగా మడకశిర సేవాలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, ఎంపి, మాజీ ఎమ్మెల్సీలకు నిర్వాహకులుఆహ్వానపత్రికలుఅందించి ఆహ్వానిం చారు. అనంతరంబంజారాసోదరులువారికి శాలువా కప్పి పూలమాలలువేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత సమితి కన్వీనర్ విఎం పాండురంగప్ప, మడకశిర మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, అగళి జడ్పీటీసీ ఉమేష్ ఆచారి, టిడిపి శ్రేణులు, నియోజక వర్గంలోని మీరు సేవా కేంద్రాల నిర్వాహకులు, పాల్గొన్నారు.

## పారంపాండ్ ఏర్పాట్లు వర్షపునీరు నిల్వతో ఎన్నో ప్రయోజనాలు



### - రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ పాండురంగప్ప

**రొళ్ల, మార్చి 22,మనంన్యూస్:** ప్రభుత్వం ఎంతగానో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన పారం పాండ్స్ లతో వర్షపు నీరు నిల్వఉండటంతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ విఎం పాండురంగప్ప తెలిపారు. రొళ్ల మండలం, హులికుంట పంచా యతీ వన్నారనపల్లి గ్రామంలో శనివారం ఎంపీడీఓ రామారావు ఆధ్వర్యంలో జాతీయ ఉపాధి హామీ పథకం అధికారులు, సిబ్బంది టిడిపి నాయకులుకలసి పారం పాండ్ ఏర్పాటుకు భూమి పూజనిర్వహిం చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ జలదినోత్సవంలో భాగంగా రొళ్ల మండలంలో పారం పాండ్ ఏర్పాట్లుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ దాసిరెడ్డి, నియోజకవర్గం కో ఆర్డినేటర్ రొళ్లకొండ రామకృష్ణ, నాయకులు జికె ఈరన్న, రవికుమార్, నవీన్ కుమార్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

# ఆన్లైన్ బెట్టింగ్ అత్యంత ప్రమాదకరం




### - ఎస్సై గోపి - యువత మేలుకోవాలని ప్రజా సంఘాలు ర్యాలీ

**తనకళ్ళు, మర్చి 22 (మనంన్యూస్):** ఆన్లైన్ బెట్టింగ్ వ్యసనంతో ఎంతో మంది కుటుంబాలు రోడ్డును పడ్డాయని మండలంలో ఆన్లైన్ బెట్టింగ్ వ్యవహారం గతంలో జరిగాయని ముఖ్యంగా యువత బెట్టింగ్ వ్యసనాన్ని మానుకోవాలని కొక్కంటి క్రాస్ లో, ప్రజా సంఘాలు, విద్యార్థులు, ఉపాధ్యా యులతో కలిసి శనివారం ర్యాలీ చేపట్టడం జరిగింది. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ముఖ్యంగా యువత ఆన్లైన్ బెట్టింగ్ అలవాటు పడి ఎంతో మంది జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, మండల కేంద్రంలో గత ఐదు సంవత్సరాల కిందట అభం శుభం ఎరుగని మైనార్టీ కూడా తీరని ఒక విద్యార్థి బెట్టింగ్ వ్యసనాలకు పాల్పడి ఇంట్లో తెలిస్తే ఏమైపోతానేమో అని భయంతో విష పురుగులు బింగి ఆత్మహత్య చేసుకున్న ఘటన అప్పట్లో వెలుగులోకి వచ్చిందని, ఎంతోమంది అభాగ్యులు ఎవరో చెప్పిన మాట వినకుండా ఆన్లైన్ బెట్టింగ్ వ్యసనాలు వారితో పాటు వాడు కుటుంబాన్ని కూడా రోడ్డున పడిన సంఘటనలు తరచూ చూస్తున్నామని, ముఖ్యంగా యువత ఆన్లైన్ బెట్టింగ్ వాడడం మానేయాలని, ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్ ఆడుతున్నట్లు పోలీసుల దృష్టికి వస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని ఎస్సై గోపి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎంపీటీసీ అమర్ కార్తికేయ, నాయకులు పయాజ్, టీడీపీ నాయ కులు అఖిల్, వాల్మీకి అశోక్,జిలాన్,కుబేంద్ర ఆచారి తదితరులు పాల్గొన్నారు.




## కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

### పాఠశాల ప్రిన్సిపాల్ అమీదాబి

**తనకళ్ళు,మార్చి22(మనంన్యూస్):** మండల పరిధిలోని ఈతోడు రోడ్ లో ఉన్న మహిళల కస్తూరిబా గాంధీ పాఠశాలలో చదువుట విషయమై 6వ తరగతి మరియు ఇంటర్ (బైపీసీ )గ్రూపులో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ అమీదాబీ శనివారం పత్రికా ప్రకటనలో తెలియచేయడం జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2025-26గాను విద్యార్థుల ప్రవేశానికి నోటిఫికేషన్ జారీ అయిందని ఏప్రిల్ 11వరుకు అప్లై చేయనుకోవచ్చని,ముక్యంగా తల్లి తండి లేని పిల్లలు, బడి బయట పిల్లలు బడి మానే సినవారు, ఎస్సి,ఎస్టీ,ఓబీసి,బడి బయట పిల్లలు కూడా దరకాస్తూ చేసుకోవచ్చని ఈ సందర్బంగా తెలి పారు. ఎవరైనా ఆన్లైన్ అప్లై చేసిన విద్యార్థులకు మాత్రమే అవకాశం కల్పిస్తామని అదేవిధంగా విద్యార్థుల ఆధార్ కార్డు, తల్లితండ్రుల ఆధార్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు మొదలగు సెల్ ఫోన్ కూడిన ధ్రువీ కరణ్ పత్రాలు మాత్రమే ఆన్లైన్ జతపరచాలని ఈ సందర్బంగా తెలిపారు. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఇంకా ఏమైనా డవుట్ ఉంటే కళాశాల వద్దకు వచ్చి వివరాలు తెలుసుకోవచ్చని ముక్యంగాఒకసారి మా పాఠశాలలో జారితే వారికీ తగిన అన్ని సదుపాయలు కల్పించే బాధ్యత మాది అని మెరుగైన విద్యాబోధన డిజిటల్ టెక్నాలజీ బోధన అందజేస్తామని ఈ సందర్బంగా తెలిపారు.



# బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు




**ధర్మవరం సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి**

**చెన్నేకొత్తపల్లి మార్చి 22 మనంన్యూస్:** మండలంలోని ఎర్రోనిపల్లి గ్రామం లో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్( ఆర్డిటి ) ఆధ్వర్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు ధర్మవరం మండలం లీగల్ సర్వీస్ అథారిటీ న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ధర్మవరం సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి, ఆర్డిటి సంస్థ రీజనల్ డైరెక్టర్ ప్రమీల కుమారి, జూనియర్ సివిల్ జడ్జి హరీష్, రామగిరి సర్కిల్ సిఐ శ్రీధర్ విచ్చేశారు. సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి మాట్లాడుతూ... శ్రీ సత్య సాయి జిల్లాను బాలల స్నేహ జిల్లాగా ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. బాల్య వివాహాలకు దూరంగా ఉండండి చదువులకు ప్రాధాన్యతను ఇవ్వండి, బాలలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిది అలాగే బాలలు కూడా తమ హక్కులను మరియు బాధ్యతలను తెలుసుకొని నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్లుగా భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ అత్యున్నత స్థాయికి ఎదగాలని తెలుపుతూ చెన్నేకొత్తపల్లి మండలాన్ని బాలలు కు సమస్యలు లేని మండలముగా తయారు చేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కోరుతూ అమ్మాయిలకు అవకాశాలను అదిపుచ్చుకోవాలని అలాగే ప్రస్తుత సమాజంలో ఎదురయ్యే సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలుపుతూ జిల్లా మరియు మండల న్యాయ సేవ అధికార సంస్థలు ప్రతినెల గ్రామస్థాయిలో ఇలాంటి ఉచిత న్యాయ సేవ కార్యక్రమాలు పై అవగాహన కల్పిస్తామన్నారు. ప్రస్తుత సమాజంలో మైనర్ అమ్మాయిలు లైంగిక వేధింపులకు గురి అవుతున్నారు కానీ తక్కువగా రిపోర్ట్ అవుతున్నాయి అలాకాకుండా ధైర్యంగా ముందుకు వచ్చి పిర్యాదు చేస్తే నిందితులపై ఫోక్సో చట్టం 2012 ప్రకారం నేర తీవ్రతను బట్టి శిక్షలు ఉంటాయని అదే విధంగా బాధితులకు ఉచితంగా న్యాయవాదిని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. అంతేకాకుండా ఉచిత న్యాయ సేవలు అందిస్తుందని తెలిపారు. ఆర్డిటి రీజనల్ డైరెక్టర్ ప్రమీల కుమారి మాట్లాడుతూ... ఆర్డిటి సంస్థ బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వ శాఖతో కలిసి ముందస్తు చర్యలుగా అన్ని ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి బాలికలకు మరియు బాలికల తల్లితండ్రులకు ప్రస్తుత సమాజంలో పిల్లలు ఉన్న సమస్యలు పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి అమ్మాయి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని వాటిని చేరుకోవడానికి నిరంతరం సాధన చేయాలి. తల్లితండ్రుల కష్టాన్ని మరచి, మరోవైపు తమ జీవిత లక్ష్యాన్ని అతి చిన్న వయస్సులోనే తమ జీవితాలను పరిరక్షించుకోవాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బాలా త్రిపుర సుందరి, చరణ్, హేమంత్, ఆర్డిటి మహిళ అభివృద్ధి విభాగం టీం లీడర్ ఆదినారాయణ, ఏరియా టీమ్ లీడర్ శ్రీనివాసులు, ఆర్డిటి సిబ్బంది శారద, మురళి, గీతా వాణి, ప్రధానోపాధ్యాయులు మంజుల వాణి, గ్రామ ప్రజలు,పాల్గొన్నారు.

# క్యాన్సర్ నివారణ స్క్రీనింగ్‌తోనే సాధ్యం



**- సంక్రమిత వ్యాధులపై అవగాహన సదస్సు**

**బుక్కరాయసముద్రం మార్చి 22,మనంన్యూస్:** వైద్యాధికారి డాక్టర్ తెహరున్నీసా ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రజలకు సంక్రమిత వ్యాధులైన బిపి, మధుమేహం పరీక్షలు క్యాన్సర్ స్క్రీనింగ్‌పైఅవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే నర్సింగ్ విద్యార్థులు , ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి బిపి ,మధుమేహం,క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ప్రస్తుత ప్రజలను పీడిస్తున్న క్యాన్సర్ వ్యాధి నివారణ కేవలం స్క్రీనింగ్ తోనే సాధ్యమవుతుందని మెడికల్ ఆఫీసర్ తెహరునిసా తెలిపారు.జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త బి.శ్రీరాములుమాట్లాడుతూక్యాన్సర్లువివిధ మార్గాల ద్వారా వ్యాపిస్తా యన్నారు. ప్రధానంగా రొమ్ము కాన్సర్, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ మరియు నోటి క్యాన్సర్లు అత్యధికంగా వ్యాపిస్తాయన్నారు. వీటిని ప్రాథమిక దశలో గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే నయమవుతాయన్నారు. ప్రభుత్వం కూడా ప్రతి ఒక్కరికి స్క్రీనింగ్ పరీక్షలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. వైద్య సిబ్బంది ఇంటింటికి వచ్చి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారన్నారు. 18 సంవత్సరాలు పైబడిన పౌరులందరూ తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోని తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలియజేశారు, పొగాకు ఉత్పత్తుల, సిగరేటు, బీడీ గుట్కా ఖైని, జర్దా వంటి వాడకం వలన నోటి క్యాన్సర్ కు గురి కావద్దని తెలియజేశారు. వైద్యాధికారి నర్సింగ్ విద్యార్థులకు ఎన్‌సిడిక్యాన్సర్ స్క్రీనింగ్ 3.0ను క్వాలిటీగాస్క్రీనింగ్‌చేయవలెననిసూచించారు.జిల్లాపొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త శ్రీరాములు, సిహెచ్ఓ మోహన్ రావు, పి హెచ్ ఎన్ చెన్నమ్మ ,ఫ్లోరోసిస్ ఫీల్డ్ కన్సల్టెంట్‌ఆంజనేయులు కిషోర్, ప్రభుత్వ నర్సింగ్‌కళాశాల లెక్చరర్‌జ్ఞానప్రసూనవిద్యార్థులు,సూపర్వైజర్స్ సత్యనారాయణ శాస్త్రి,జానీ రాజ్ ఏఎన్ఎంలు ఆదినారా యణమ్మ, రుషింగమ్మ ఆశ కార్యకర్తలుపాల్గొన్నారు.



# అంగన్వాడీల సమస్యలు పరిష్కారానికి చర్యలు

**- ఆరుగురు అంగన్వాడీ హెల్పర్లకు నియామకపత్రాలు - ఎమ్మెల్యే టీటీడీ సభ్యులు ఎంఎస్ రాజు**





**మడకశిర, మార్చి 22,మనం న్యూస్:** అంగన్వాడీల సమస్యలు పరిష్కారానికి తమవంతు బాధ్యతగా కృషి చేస్తానని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యులు ఎంఎస్ రాజు తెలిపారు. మడకశిర పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ కార్యాలయంను శనివారం ఆయన సందర్శించారు. మడకశిర నియోజకవర్గంలోని పలు అంగన్వాడీ సెంటర్లలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ హెల్పర్లుతోపాటు ఆరుగురు కార్యకర్తలుగా కొత్తగా ఎంపికైన అంగన్వాడీలకు ఎమ్మెల్యే తోపాటు హిందూపురం ఎంపి బికె పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీతిప్పేస్వామి,సీడీపీఓనాగమల్లేశ్వరి, తదితరులు కలసి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల యోగక్షేమాలు చూసే బాధ్యతను అంగన్వాడీలు సక్రమంగా నిర్వహించా లన్నారు. భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దడం అంగన్వాడీల తోనే ప్రారంభమవుతుందన్నారు.విధినిర్వహణలో ఎక్కడాకూడా అలసత్వం వహించవద్ద న్నారు. తదనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమీపంలో ఉన్న స్త్రీ, శిశు సంక్షేమ భవనాన్ని ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడే భోజనం చేస్తున్న అంగన్వాడీలతో కలిసి ఎమ్మెల్యే కూడా భోజనం చేశారు.అనంతరం అంగన్వాడీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య వచ్చినా మీకు నేనున్నానంటూ తన ఫోన్‌నంబర్ ఇచ్చి వారిలో మనోధైర్యాన్ని నింపారు. ఆహార నాణ్యతను పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తంచేశారు.ఈకార్యక్రమంలోఅంగన్వాడీ సూపర్ వైజర్లు,కార్యకర్తలు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత సమితి కన్వీనర్ వివిఎం పాండురంగప్ప, మండల కన్వీనర్లు లక్ష్మీనారా యణ, గణేష్, మద్దన్నకుంటప్ప, టిడిపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చట్టాలు పై అవగాహన పెంచుకోవాలి

**జిల్లా న్యాయ మూర్తి రాజ్యలక్ష్మి**



**రాప్తాడు, మార్చి 22, మనంన్యూస్:** గ్రామీణ ప్రాంతాలలోని మహిళలందరూచట్టాలపై అవగాహన పెంచుకొని సమస్యలు ఎదురైనప్పుడు వాటి ద్వారా సులువుగా పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయమూర్తి రాజ్యలక్ష్మి పిలుపు నిచ్చారు. శనివారం రాప్తాడు మండలం గొందిరెడ్డిపల్లిలోచట్టాలుమహిళలకురక్షణ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా న్యాయమూర్తి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళ లందరూ నిత్యం రెట్టింపు జాగ్రత్తలతో ఉండాలన్నారు. ఇతర వ్యక్తులు చెప్పే మాటలు వినిమోసపోకుండాచూసుకోవాలన్నారు. మహిళలకు అన్యాయం జరిగినప్పుడు అధైర్యపడకుండాముందడుగువేసిన్యాయస్థానానికిసమస్యలు విన్నవించాలన్నారు.సమస్యలను వెంటనే పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సీనయ్య, తహసిల్దార్ విజయ కుమారి, సీఐ శ్రీహర్ష, ఎపిఎమ్ సునీత, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లుకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని వినతి



**పుట్టపర్తి మార్చి 22 మనంన్యూస్ :** ఆశ వర్కర్లకు కనీస వేతనం 26000 రూపాయలు ఇవ్వాలని ఆశావర్కర్స్ యూనియన్ సభ్యులు శ్రీ సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఫిరోజా బేగంకు వినతిపత్రం అందజేశారు. ఆశావర్కర్స్ యూనియన్ ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు ఆశా వర్కర్లకు కనీసవేతనం 26 వేలు ఇవ్వాలనీ, ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూపలుడిమాండ్లతోకూడినవినతి పత్రాన్ని కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్బంగా ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌభాగ్య మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీస వేతనాలతో పాటు, ఆశాలను కమ్యూనిటీ హెల్త్ వర్కర్లుగా గుర్తించాలని ఏఎన్ఎం శిక్షణ పొందిన ఆశాలను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, కోరారు. ఈకార్యక్రమంలోఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సౌభాగ్య జిల్లా ఉపాధ్యక్షురాలు మంజుల, జిల్లా సహాయ కార్యదర్శి చెన్న కృష్ణమ్మ,ముత్యాలమ్మ పాల్గొన్నారు.

## మహిళలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- అసిస్టెంట్ సెషన్స్ అనంతపురం సబ్ జడ్జి కోర్టునిర్మల**

**గార్లదిన్నె మార్చి 22 మనంన్యూస్ :** మహిళలకు చట్టాలపై అవగాహన ఎంతో అవసరమని అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ నిర్మల తెలిపారు. శనివారం మండల పరిధిలోని కొప్పలకొండ గ్రామంలో మహిళలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయన్నారు. ఉన్న చట్టాలను ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకోవాలన్నారు. న్యాయ సేవాధికార సమస్త సేవలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ గౌస్ మహమ్మద్ భాష , తహసిల్దార్ ఈరమ్మ, ఎంపీడీవో యోగానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నీటి నిల్వను పెంచడానికి ఫారం ఫండ్ తవ్వాలి

- ప్రతి నీటి బొట్టు ఒడిసి పట్టాలి
- ఫారం ఫండ్‌కు భూమి పూజ చేసిన జడ్పిటిసి ఉమేష్



**అగళి, మార్చి 22 మనం న్యూస్ :** నీటి నిల్వలను పెంచుకోవడానికి ఫారం పండ్లను తవ్వాలి ప్రతి నీటి బొట్టు ఒడిసి పట్టాలి అని జెడ్పిటిసి ఉమేష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కొమరెపల్లి పంచాయితీలో శనివారం ప్రపంచ జలదినోత్సవం సందర్భంగా నీటి నిల్వలను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా విరివిగా ఫారంఫండ్ లు తవ్వకాలు జరుపనున్నట్లు జడ్పీటీసీ ఉమేష్ కన్వీనర్ కుమార్ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజుల ఆదేశానుసారం ఫారం ఫండ్ లకు సంబంధించి భూమిపూజ పనులను ప్రారం భించామన్నారు.ఫారం ఫండ్‌లు తవ్వకంతో వర్షపు నీళ్లు నిలువ ఉండి భూగర్భ జలాలు పెంచ వచ్చన్నారు. ఉపాధి హామీ కూలీలు పను లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీటర్ పరిమాణానికి 280 రూపాయలు వస్తుంద న్నారు.మండలానికి 350 కు పైగా ఫారం ఫండ్ లు మంజూరైనట్లు తెలిపారు. మండలంలోని 5 ఎకరాల లోపు ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి రైతుకు అవగాహన కల్పించి ఫారం ఫండ్లను ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుజాత రామన్న, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులురమేష్,మాజీసింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్,టెక్నికల్ అసిస్టెంట్ ఈరన్న ఫీల్డ్ అసిస్టెంట్, రైతులు, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ వేలం పాట వాయిదా

మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్



**ధర్మవరం మార్చి 22 మనంన్యూస్ :** పురపాలక సంఘ పరిధిలోని 2025-26 సంవత్సరమునకు దినవారపు మార్కెట్ జంతు వలసలకు సంబంధించిన బహిరంగ వేలం పాట ఈనెల 25వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు వాయిదా వేయడం జరిగిందని మున్సిపల్‌కమిషనర్ ఎన్. ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన జరగాల్సిన ఈ బహిరంగ వేలం కొన్ని అనివార్య కారణాల వలన రద్దు చేయడం జరిగిందని తెలిపారు. ఆసక్తిగల వేలంపాట దారులు ఈనెల 25వ తేదీన హాజరు కావచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గల వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## గుత్తిలో అంగన్వాడీ కార్యకర్తలకు ముగిసిన శిక్షణ కార్యక్రమం

**గుత్తి రూరల్ మార్చి 22 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా గుత్తి ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు జరుగుతున్న పోషణ్ బీ పడాయిబీకార్యక్రమంపైశిక్షణకార్యక్రమాలుశనివారం ముగిసాయని అడిషనల్ సిడిపిఓ నాగమణి తెలిపారు. అడిసినల్ సిడిపిఓ నాగమణి మాట్లాడుతూపిల్లల పోషణ,పౌష్టికాహారం,పిల్లలచదువువంటి అంశాలపై శిక్షణ ఇచ్చామని,మూడు రోజులపాటుశిక్షణతీసుకున్నవారికిసర్టిఫికెట్లుఅందజేశామన్నారు. సూపర్వైజర్లు నాగేశ్వరి,షాహిదా,గౌరి,పుష్ప,అంగన్వాడీకార్యకర్తలు పాల్గొన్నారు.



# చలివేంద్రంను ప్రారంభించిన ఎంపి అంబిక






**అనంతపురం మార్చి 22 మనం న్యూస్ :** ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా అనంత పురంనగరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ప్రాంగణంలో శ్రీరామ వాటర్ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ వారు ఏర్పాటు చేసిన చలివేంద్రమును అనంతపురంపార్లమెంటుసభ్యుడుఅంబికా లక్ష్మీ నారాయణ శనివారం ప్రారంభించాడు. నీటి సంరక్షణ పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని, ప్రతి నీటిబొట్టును విలువైనదిగా భావించి



సంరక్షించుకోవాలనిప్రపంచనీటిదినోత్సవం సందర్భంగా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు శ్రమిస్తున్న శ్రీరామ వాటర్ ప్యూరిఫైడ్ వారికినా అభినందనలు, నగరంలో బాటసారులకు త్రాగునీటి సమస్య తీర్చేందుకు వాటర్ ప్లాంట్లు వారుముందుకువచ్చిమరికొన్నిచలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరాడు. అనంతరం మజ్జిగ ప్యాకెట్లనుపంపిణీ చేశాడు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగల చిరకాల కోరిక నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- ముఖ్యమంత్రి చంద్రబాబు,మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన మండల ఎమ్మార్పీఎస్ నాయకులు



**అగళి, మార్చి 22 మనంన్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీ సమావేశాల్లో మాదిగల చిరకాల కోరిక నెరవేర్చి ఏబిసిడి వర్గీకరణ చేయడం ఆనందించ తగ్గ విషయమని అగళి ఎమ్మార్పీఎస్ నాయకులు టైలర్ నాగోజి, లోకేష్, హనుమంతరాయుడు, మాజీ ఎంపీపీ మల్లేష్, మాజీ సర్పంచ్ నింగన్న, మండల ఎస్సి సెల్ భూతరాజు,శివన్న, వీరకేతరాయ,చిగనాగప్ప, తదితరులు హర్షం వ్యక్తం చేశారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశానుసారం రాష్ట్రాలకే జడ్జిమెంట్ తీర్పు వర్గీకరణ చేసుకోవచ్చు అని తెలియజేయడంతో ఆంధ్ర ప్రదేశ్లో చంద్ర బాబు వర్గీకరణ చేసి మాదిగలకు గిఫ్టుగా ఇచ్చారని వారు కొనియాడారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకంచేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులుఅధికసంఖ్యలో పాల్గొన్నారు



## క్రమశిక్షణతో కూడినటువంటి విద్య జీవితంలో మంచి గుర్తింపు లభిస్తుంది..

పట్టణ ప్రముఖులు సంధా రాఘవ, ఎంఈఓ - రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్




**ధర్మవరం మార్చి 22 మనం న్యూస్ :** క్రమశిక్షణతో కూడినటువంటి విద్య జీవితంలో మంచి గుర్తింపు లభిస్తుందని పట్టణ ప్రముఖులు సంధా రాఘవ, ఎంఈఓ లు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని పుట్టపర్తి రోడ్ సాయి నగర్ లో గల షిరిడి సాయిబాబా కళ్యాణ మండపంలో శ్రీ సాయి విక్టరీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 14వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు బాల బాలికలు అని తేడా లేకుండా అందరినీ చదివించాలని, ప్రభుత్వము కూడా విద్య విషయంలో అనేక సంక్షేమ పథకాలను అందిస్తోందని తెలిపారు. క్రమశిక్షణ, తపన, లక్ష్యం లాంటి వాటిని ప్రతి విద్యార్థి లక్ష్యంగా చేసుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఉన్నత స్థాయి వరకు చదివించేలా కంకణం కట్టుకోవాలని అన్నారు. అంతేకాకుండా నేటి విద్యార్థులు టీవీలకు సెల్ ఫోన్ లకు బానిస కాకుండా, చదువు అనే వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని, చదువును కూడా తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ప్రోత్సహించినప్పుడే ఆ కుటుంబంలోని పిల్లలు చక్కటి భవిష్యత్తుకు పోయేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. తదుపరి విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ పిల్లలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండన్న, డైరెక్టర్ రాఘవేంద్ర, కర్రీస్పాండెంట్ జనార్ధన్, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజం చేయడమే పి-4 సర్వే లక్ష్యం..

టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి పురుషోత్తం గౌడ్



**ధర్మవరం మార్చి 22 మనంన్యూస్ :** పేదరికం లేని సమాజమును తయారు చేయడమే పి-4 సర్వే యొక్క లక్ష్యము అని టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి పురుషోత్తం గౌడ్ 25వ వార్డు టిడిపి ఇన్చార్జ్ భీమనేని ప్రసాద్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా 25 వ వార్డు సచివాలయ ఉద్యోగులకు పి-4 యాప్ ద్వారా నమోదు చేసిన సర్వే పూర్తి చేసుకున్న వార్డు సచివాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి చేసిన సర్వే నిర్వహణలో ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని, పేదవారిని ఆర్థిక సామాజిక రంగాల్లో తీసుకొచ్చే విధంగా పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ సర్వేను ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు. పేదలను ధనికులను భాగస్వామ్యం చేసేందుకు ఈ సర్వే ఎంతగానో ఉపయోగపడు తుందని తెలిపారు. ఇంకనూ ఈ సర్వే చేయించుకోని వారు ఉంటే వెంటనే చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీమల రామాంజి, మాధవరెడ్డి, బిజెపి నాయకులు శారదమ్మ, జనసేన నాయకులు కోలా నాగార్జున, మల్లన్న, అఖిల్ ,సచివాలయ సిబ్బంది ,సాయి ప్రకాష్, పుష్పరాజ్, ఉమాదేవి, నరేంద్ర, సరిత ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణంకి భూమి పూజ

– గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు మార్చి 22 మనంన్యూస్** : ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణంలోని 25 వ వార్డు కౌన్సిలర్ అరుణ సమక్షంలో 10 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణానికి గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి చేతుల మీదగా భూమి పూజచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భవాని,తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బి.ఎస్.కృష్ణారెడ్డి,పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్,తలారి మస్తానప్ప చిప్పగిరి ప్రతాప్,వార్డ్ఇంచార్జ్ నందీశ్వర్, కౌన్సిలర్ ప్రభాకర్,కౌన్సిలర్ కృపాకర్ ,మాజీ కౌన్సిలర్ అంజి , బెస్త శివశంకర్, సతీష్,అరుణ్, కళ్యాణ్ బాబు హనుమంతు ,కూటమిప్రభుత్వనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పలుచోట్ల చలివేంద్రాలు ప్రారంభం...

– ముఖ్య అతిథులు గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు మార్చి 22 మనంన్యూస్ :** పట్టణంలో శనివారం పలుచోట్ల చలివేంద్రాలను ప్రారంభించారు. ముఖ్య అతిథులు ఎమ్మెల్యే పుంగ నూరు జయరాం సోదరుడు కుమ్మునూరు నారాయణస్వామి చేతుల మీదుగా చలివేంద్రాలను ప్రారంబించారు. కసాపురం రోడ్డు వాల్మీకి సర్కిల్ 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ తలారి సరోజమ్మ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారం భించారు. అలాగేట్రావెల్స్‌బంగ్లాసర్కిల్‌లోఏర్పాటుచేసినచలివేంద్రాన్ని ప్రారంభించారు. మార్కెట్‌యార్డ్సనందుచలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భవాని,తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదరి మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బి.ఎస్.కృష్ణారెడ్డి,పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్,తలారి మస్తానప్ప చిప్పగిరి ప్రతాప్, వార్డ్ ఇంచార్జ్ నందీశ్వర్, కౌన్సిలర్ ప్రభాకర్, కౌన్సిలర్ కృపాకర్ ,మాజీ కౌన్సిలర్ అంజి , బెస్త శివశంకర్, సతీష్,అరుణ్, కళ్యాణ్ బాబు హనుమంతు ,కూటమి ప్రభుత్వ నాయకులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన ముంటిమడుగు కేశవరెడ్డి

**గార్లదిన్నె మార్చి 22 మనంన్యూస్** : మండలం పరిధిలో ని ముంటిమడుగు కొత్తూరు గ్రామంలో నివాసముంటున్న ఎ స్సీ కాలానికి చెందిన మురుగేష్ భార్య ఓబుళమ్మ అనారోగ్యంతో మరణించారు విషయం తెలుసుకున్న శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారపరెడ్డి, మాజీ సర్పంచులు గంగాధర్, శివయ్య, నెట్టికంటయ్య, నాగేంద్ర, రమణారెడ్డి, ఐ టీడీపీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, నాగేష్, వెంకటేష్, జానప్ప, సుబ్బన్న, ఓబులేష్, నారాయణ గాలి ఎల్లప్పలి తదితరులు పాల్గొన్నారు.



## దళితులు బడుగుబలహీన వర్గాలకు ఇల్లు స్మశానవాటిక లేని గ్రామాలు ఉండకూడదు



– ఎంపీడీఓ తహసీల్దార్లుతో సమావేశం – ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

**మడకశిర, మార్చి 22,మనంన్యూస్:** మడకశిర నియోజకవర్గంలో దళితులు, బడుగు బలహీన వర్గాలవారికి ఇల్లు, స్మశాన వాటికలు లేని గ్రామాలు ఉండకూడదని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తేల్చి చెప్పారు. మడకశిర పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో శనివారం సాయంత్రం నియిజక వర్గంలోని ఐదు మండలాల ఎంపీడీఓ,తహసీల్దార్ లతో ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత సమితి కన్వీనర్ వివిఎం పాండురంగప్ప లతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గంలో ఉన్న ప్రతి పేదలకు, పార్టీలకు అతీతంగా ఇల్లు మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. లబ్దిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరుకు పాటు పడాలన్నారు. పేదవారి సొంతింటి కలను నెరవేర్చడానికి అధికారులు తమవంతు బాధ్యతగా సహకరించాలని ఆయన అధికారులను కోరారు. అటు ప్రభుత్వంనకు,ఇటు ప్రజలకు అన్నివిధాలుగా మంచి జరగాలంటే రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, సమన్వయంతో కలసి కట్టుగా తమవంతు బాధ్యతగా పాటుపడాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు సోనిబాయి, రామారావు, గంగాధర్, యదవేంద్ర, తహసీల్దార్లు కరుణాకర్,సుబ్బారావు, లక్ష్మీ నరసింహం, షేక్షవలి,నియోజక వర్గంలోని పంచాయత్ రాజ్ శాఖ, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులను ప్రభుత్వం మరింత ఆదుకోవాలి

తొగట వీర సంగం అధ్యక్షులు సిసిహరి..



**సోమందేపల్లి. మార్చి 22 మనం న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు చేనేత కార్మికులకు రెండు వందల యూనిట్లు, మరమగ్గాలకు ఐదు వందల యూనిట్లు ఉచిత విద్యుత్ హామీను అమలు చేస్తూ మంత్రి లోకేష్ జీవో జారీ చేయడం ఎంతో శుభ పరిణామమని శనివారం సోమందేపల్లి తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షులు సిసి హరి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయం తరువాత అతి పెద్ద రంగం అయిన చేనేత వ్యవస్థను కరోనా కుదేలు చేసింది,అగ్గిపెట్టెలో పట్టేంత చీర నేసిన ఘనత ఉన్న నేతన్న బ్రతుకు ప్రస్తుతం అగమ్య గోచరంగా ఏర్పడిందని, గత ప్రభుత్వ కాలంలో నేతన్నను మరింత నిర్లక్ష్యం చేసి,చేనేత వ్యవస్థనూ నిర్వీర్యం చేశారని,ఈ సమస్యలు అన్ని తన యువగళంలో విని,కళ్ళారా చూసిన, యువ నాయకులు లోకేష్ కూటమి ప్రభుత్వం వచ్చాక ఖచ్చితంగా నేతన్నలకు అండగ నిలబడతామని,చేనేత కార్మికులకు 200 యూనిట్లు,మర మగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తామని నాడు హామీ మేరకు మంత్రీ లోకేష్,నేడు ఆ హామీ అమలు చేస్తు జీఓ జారీ చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని,స్థానిక మంత్రి, సవితమ్మ అక్క సహకారంతో నేడు రాష్ట్ర వ్యాప్తంగా నేతన్నలకు ఉచిత విద్యుత్ లభి స్తోంది, భవిషత్తులో నేతన్నలు నేసే చీరలకు మంచి గిట్టుబాటు ధరలు కల్పించి,చేనేత వ్యవస్థకు మళ్ళీ పూర్వ వైభవం తీసుకు రావాలని,చేనేతలకు వ్యక్తిగత ఋణాలు మంజురు చేయించాలని,ప్రతి చేనేతకు సొంత ఇళ్ళు ప్రభుత్వమే నిర్మించి ఇచ్చేలా కృషీ చేయాలని పేర్కొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,మంత్రి లోకేష్ ,స్థానిక మంత్రి సవితమ్మకు తొగటవీర క్షత్రీయ సంఘం తరుపున మరియు చేనేత, మరమగ్గాల కార్మికుల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.

## ఖలీల్ ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేసిన డిఎంఅండ్‌హెచ్ఓ



**రాయదుర్గం మార్చి 22 మనంన్యూస్ :** పట్టణంలోని బళ్లారి రోడ్డు నంద శుక్రవారం రాత్రి పట్టణంలోని ఖలీల్ (మూసా క్లినిక్) వైద్యుడి నిర్వాహకంతో గుమ్మగట్ట మండలం గలగల గ్రామం దళిత కుటుంబానికి చెందినమూడు ఏళ్ల చిన్నారి అను శ్రీ మృతి పై అనంతపురం జిల్లా వైద్యాధికారిణి బ్రమరాంబ దేవి వైద్యం వికటించి మరణించినట్లు మీడియాలో వార్తల కథనాలకు స్పందించి రాయదుర్గం పట్టణంలో చిన్నారి మృతికి కారణమైన ఖలీల్ ప్రతిమ చికిత్స కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేసి మృత్యువాత పడ్డ సభ్యులతో విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో చిన్నారి మృతిపై సంబంధిత పోలీస్ రెవెన్యూ మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. రాయదుర్గంనియోజకవర్గంలో ఇటీవల ఆర్ఎంపి వైద్యం వికటించిమృతికికారణమైన క్లినిక్ నిర్వా హకులను సిజ్ చేసినట్లు ఆమె మీడియాకు వెల్లడించారు. గత ఆరు నెలల కిందట ఖలీల్ ప్రథమ చికిత్స కేంద్రాన్ని తనిఖీ చేశానని ఆ సమయంలో అది ఇంటికి ఉపయోగపడుతుందని కుటుంబ సభ్యులు తెలిపారని అన్నారు. మృతికి కారణమైన క్లినిక్ ను తమ వైద్యం వికటించడంతో అది క్లినిక్ అని తేలడంతోనేతనిఖీచేసి సీజ్ చేసినట్లు వివరించారు. ప్రథమచికిత్సకేంద్రాల కార్యకర్తలు కేవలం ప్రథమ చికిత్సలుమాత్రమే చేయాలని సూచించా మన్నారు. గత నెల రోజుల కిందట చెన్న వీర క్లినిక్‌కి షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు ఆమె తెలిపారు. మృతిచెందిన చిన్నారి కుటుంబ సభ్యులకు ఫిర్యాదు మేరకు తగు చర్యలు చేపడతానని మీడియాకు తెలిపారు.

## పాలసముద్రం క్రాస్‌లో చలివేంద్రం ప్రారంభం



**గోరంట్ల మార్చి 22 మనంన్యూస్** : గోరంట్ల మండలం వడిగేపల్లి పాల సముద్రం పంచాయతీ జనసేన పార్టీ ఆధ్వర్యంలోపాలసముద్రం క్రాస్‌లో చలివేంద్రం ప్రారంభించారు. ఈ చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోరంట్ల సీఐ బోయ శేఖర్ హాజర య్యారు. ఈ సందర్భంగా సిఐ బోయ శేఖర్ మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్న ఈ వేసవిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం శుభపరిణామని, ఇక్కడికి వచ్చి వెళ్లే ప్రయాణికులకు, సామాన్య ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండటానికి ఇది దోహదపడు తుందని,జనసేన పార్టీ నాయకులకు కార్య కర్తలకు ఇలాంటి ఆలోచన రావడం చాలా గొప్ప విషయమని,ఎండ కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చినందుకు అభినందించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున చిన్నారులు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు సంతోష్ కుమార్ జిల్లా కార్యదర్శి సురేష్ జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్, పొగతోట వెంకటేష్ గొల్లపల్లి అనిల్ చౌడేశ్వరి కాలనీ శ్రీనివాసులు, రమేష్, నాగభూషణ, దేవుల చెరువు రమేష్, గొల్లపల్లి శివ, మంజునాథ్, పాలసముద్రం మహేష్ రెడ్డి, వజీర్,మనోహర్, మూర్తి,గంగాధర్,బాబా,చైతు,శంకర్,సుధా, రాజు గోపి,హర్ష, గిరి, వినోద్ తదితరులు పాల్గొన్నారు

# తల్లిదండ్రులు జన్మనిస్తే.. ఈ కాలేజీ మాకు జీవితాన్ని ఇచ్చింది

- అపెక్స్ తిరుపాల్ - ఇక్కడ చదువుకున్న విద్యార్థులు మంచి మంచి స్థానాల్లో ఉన్నారు
- చంద్రశేఖర్ - జేఎన్ టియూఏ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం..



**అనంతపురం, మార్చి 22 మనంన్యూస్ :** మాకు తల్లిదండ్రులు జన్మనిస్తే అనంతపురం జేఎన్టీయూ పాలిటెక్నిక్ కళాశాల జీవితాన్నిచ్చిందని పలువురు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం జేఎన్టీయూ పాలిటెక్నిక్ కళాశాల నందు 2025కు ముందు చదివిన పూర్వవిద్యార్థులసమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మొదటగా కళాశాల స్థాపించి నప్పుడు ఉపాధ్యాయులుగా పనిచేసిన జిక్రియ భైగ్ ముఖ్య అతిథిగానూ, ఇప్పటి ప్రిన్సిపల్ జయచంద్రరెడ్డితోపాటుపలువురు ఉపాధ్యాయులు, ఇదే కళాశాలలో పాలిటెక్నిక్ చదువుకొని ఇప్పుడు దేశం గర్వించదగ్గ మంచి మంచి స్థానాలలో ఉద్యోగాలు చేస్తూ, వ్యాపారాలు చేస్తూ, సొంత కంపెనీలను ఏర్పాటు చేసి పది%ఎ%మందికి ఉపాది కల్పించే స్థాయికి చేరుకున్న అనేక మంది పూర్వవిద్యార్థులు ఈ సమావేశానికి వచ్చారు. అందులోభాగంగా అనంతపురానికి చెందిన అపెక్స తిరుపాలు, చంద్రశేఖర్ లు కూడా ఈ కళాశాలలో 1986 బ్యాచ్ కు చెందిన వారు కావడం ఒక గృహ నిర్మాణ సంస్థను స్థాపించి పదిమందికి ఉపాధి కల్పిస్తూ అనంతపురం ప్రజలకు చేరువగా ఉండడం విశేషం. ఈ సందర్భంగా అపెక్స్ తిరుపాల్, చంద్రశేఖర్ లు మాట్లాడుతూ మాకు ఈ కాలేజీ జీవితాన్ని ఇచ్చిందని, ఎలా బ్రతకాలి అని ధైర్యాన్ని ఇచ్చి సమాజంలోకి పంపడంతోనే ఈ రోజుమేముఅనుకున్నస్థాయిలోఉన్నామని తెలిపారు.ప్రతిఒక్కరూధైర్యంగాటెక్నికల్‌గా ముందుకు వెళ్లి అనుకున్నది సాధించడమే కాకుండా, మంచి మంచి సంస్థలను స్థాపించి పది మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలిపారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఇక్కడ చదివి ఇండియన్ ఎయిర్ ఫోర్సులో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పని చేస్తున్న రాధాకృష్ణ, డిఅర్డిఓలో డైరెక్టర్ గా చేస్తున్న కిషోర్ నాథ్, మంగళగిరి డిటిఓలో డిడిగా పని చేస్తున్న విజయభాస్కర్‌తో పాటు చాలామంది హాజరయ్యారు. అయితే పాత విద్యార్థులు అందరూ చాలా రోజుల తరువాత కలవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

# పాలిటెక్నిక్ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

– గురువులను సన్మానించిన ఇంజనీరింగ్ దంపతులు..



**అనంతపురం, మార్చి 22 మనంన్యూస్ :** అనంతపురం పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థులు సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసినప్పటి నుంచి 1959 నుంచి 2024 వరకు పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని ఇవాళ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ దంపతులు సాయి ఆదిత్య కన్స్ట్రక్షన్ అధినేత పురుషోత్తమ ముంలీకృష్ణ, నిత్యసురభి చాటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ నిర్మలమురళి పాల్గొని వారి విద్యార్థి దశను గుర్తు చేసుకున్నారు. తమకు విద్య నేర్పిన గురువులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల విత్తనం అనే విద్యార్థి దశలో ప్రారంభమై ఇవాళ వృక్షంలో ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు. పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమంలో ఆనాటి జ్ఞాపకాలు మిత్రులతో చదువుకున్న సందర్భాలు గుర్తు చేసుకుంటుంటే సంతోషంగా ఉందన్నారు. గురువులమధ్య విద్యార్థులమైన మేము ఇవాళ ఉన్నత స్థానాల్లో ఉంటూ ఎంతోమంది పేదలకు నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు సగర్వంగా ఉందన్నారు.ఇలాంటిఅపూర్వ కలయికను ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 24న నిద్రగట్టలో రెండో విడత రీ సర్వే ప్రారంభం

– తహసీల్దార్ లక్ష్మీ నరసింహం



**అమరాపురం, మార్చి 22మనంన్యూస్:** 24న సోమవారం అమరాపురం మండలం, నిద్రగట్ట గ్రామంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన రెండో విడత రీ సర్వే కార్యక్రమాలను ప్రారంభించ నున్నట్లు తహసీల్దార్ లక్ష్మీ నరసింహం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రెండో విడత రీ సర్వే లో భాగంగా మండలంలోని నిద్రగట్ట గ్రామంలో సోమవారం ఉదయం 10గంటలకు గ్రామ సచివాలయం వద్ద గ్రామ సభతో పాటు ర్యాలీ నిర్వహించడం జరుగు తుందన్నారు.కావున మండల, నిద్రగట్ట పంచా యతీలోని గ్రామాల ప్రజలు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిందిగా తహసీల్దార్ లక్ష్మీ నరసింహంకోరారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ పుట్టారాజు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్ పాల్గొన్నారు.

# అనంతలో నీటి భద్రతను సాధ్యం చేస్తోన్న అల్ట్రాటెక్

**అనంతపురం మార్చి 22 మనంన్యూస్:** ఈ ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా, తాము దృష్టి సారించిన నీటి నిర్వహణ పద్ధతులు, ప్రభావ వంతమైన పాలనా వ్యవస్థల ద్వారా బాధ్యతా యుతమైన నీటి నిర్వహణ పట్ల తమ నిబద్ధతను అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ పునరుద్ఘాటిస్తుందని పరిశ్రమ నిర్వాహకులు తెలిపారు. అల్ట్రాటెక్ యొక్క నీటి నిర్వహణ ప్రయత్నాలు, యూనిట్ ప్రాంగణంలో , కంచెకు ఆవల ఉన్న ప్రాంతాలను, అంటే కంపెనీ కార్యకలాపాలను నిర్వహించే ప్రాంతాలలోని కమ్యూనిటీలను సైతం చేరుకుంటాయి.ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో వున్న అల్ట్రాటెక్ యొక్క ఇంటిగ్రేటెడ్ సిమెంట్ తయారీ యూనిట్, ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్, నీటి సంరక్షణ పట్ల సమగ్ర విధానాన్ని కలిగి ఉంది. వారి నీటి సంరక్షణ కార్యక్రమాలలో ఒకటి వరుసగా నంద్యాల జిల్లా, అనంతపురం జిల్లాలోని పెట్నికోట, అయ్యవారిపల్లి గ్రామాలపై దృష్టి పెడు



తుంది. ఇక్కడ తక్కువ వర్షపాతం, భూమి క్షీణత, అతి తక్కవ పంట ఉత్పాదకత వంటివి గ్రామీణ జీవనోపాధికిచాలాకాలంగాఅడ్డంకులుగా ఉన్నాయి.ఫలితంగా, ఈ ప్రాంతంలో సమగ్ర వాటర్‌షెడ్ నిర్వహణ కార్యక్రమాలను అమలు చేయడానికి యూనిట్ 2019-20లో ఐదు సంవత్సరాల కార్యక్రమాన్నిచేపట్టింది.ఈరోజు వరకు, ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్ ఈ గ్రామాల్లో ఏడు వర్షపు నీటి ఇంకుడు గుంతల నిర్మాణాలను నిర్మించింది, ఇదిభూగర్భజలస్థాయిలను గణనీయ ంగా పెంచుతుంది. ఈ నిర్మాణాలు 35,000 క్యూబిక్ మీటర్ల మొత్తం నీటి నిల్వ సామర్థ్యాన్ని సృష్టించాయి, జనవరి 2025 నాటికి 7 లక్షల క్యూబిక్ మీటర్ల వర్షపు నీటిని ఇవి సేకరించాయి. దీని వలన భూగర్భ జలాలు 2 నుండి 4 మీటర్ల వరకు గణనీయంగా పెరిగాయి, దాదాపు 346 హెక్టార్ల సాగు భూమికి నీటిపారుదల లభించింది .గతంలో బంజరుగా ఉన్న 400 ఎకరాల భూమిని కూడా సాగులోకితీసుకువచ్చారు,వ్యవసాయ ఉత్పాదకత, ఆదాయభద్రతనుపెంచారు. సమతుల్య పోషక వినియోగ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించే ప్రయత్నాలు ఈ గ్రామాల్లో నేల, భూగర్భ జల కాలుష్యాన్ని తగ్గించడంలో కూడా సహాయపడ్డాయి. ఈ ప్రాజెక్ట్ నంద్యాల అనంతపురం జిల్లాల్లోని ఈ రెండు గ్రామాల్లో నివసిస్తున్న 500 గృహాలలో 2,000 మందికి పైగా ప్రజలకు ప్రయోజనం చేకూర్చింది.

# రంజాన్ లోపు ఈద్గాలు శుభ్రంగా ఉండాలి

- రంజాన్‌కు ఈద్గాలలో పారిశుద్ధ్య పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి
- మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నాం
- నగర మేయర్ మొహమ్మద్ వసీం



**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 22 మనంన్యూస్** : రంజాన్ పండుగను దృష్టిలో ఉంచుకుని నగరంలోని అన్ని ఈద్గాల వద్ద ముందస్తుగా శానిటేషన్, పారిశుద్ధ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం ఆదేశించారు.నగరంలోని ఈద్గా లను శనివారం మేయర్ మహమ్మద్ వసీం పర్యటించి ఈద్గా లలో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ రంజాన్ లోపు పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పండుగ రోజు నీటిని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ముందస్తుగా చేపడుతున్న పనులు వేగవంతంగా పూర్తిచేసి ఈద్గా లను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తమ దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు.నగరంలోని డ్రైవర్స్ కాలనీ సమాధుల ప్రహరీ నిర్మాణానికి రూ,60 లక్షలు ,లైట్లు ఏర్పాటు కు రూ. 15 లక్షలు,హెచ్ ఎల్ సి కెనాల్ సమీపంలో ఉన్న ఈద్గాలో ప్రత్యేకంగా రూ. 48 లక్షల వ్యయం తో కాంపౌండ్ వాల్ మంజూరు అయిందని త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా లైటింగ్ సౌకర్యాలను కూడా కల్పిస్తున్నట్టు వెల్లడించారు.ఈద్గాలలో పెయింటింగ్ తోపాటు మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.ప్రస్తుతం జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేసే దిశగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ఈ సందర్భంగా ముతవల్లి షకీల్ షఫీ బోరు వేయించాలని కోరారని,త్వరితగతిన బోరు వేయించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించామన్నారు.గత నెల రోజులుగా ముతవల్లి షకీల్ షఫీ నేతృత్వంలో ఈద్గాలలో అభివృద్ధి చేస్తుండటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రహంతుల్లా, అబూ సాలెహ, లాలు, కో ఆప్షన్ సభ్యుడు శంషుద్దీన్,ఎంహెచ్ఓ విష్ణుమూర్తి,వైసీపీ నాయకులు కాగజ్ ఘర్ రిజ్వాన్, దాదా ఖలేందర్, దాదు,కుళ్లాయి స్వామి, రియాజ్, కాకర్ల శీన, ఇమ్రాన్ తోపాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని కలిసిన పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్



**అనంతపురం మార్చి 22 మనంన్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేశారు. పూడి చర్ల గ్రామంలో ఫారంపాండ్స్‌శంకుస్థాపన కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తన్న ఆయనను ఓర్వకల్లు విమానాశ్రమం లో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్‌తో కలిసి జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ ఘన స్వాగతం పలుకుతూమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పత్తి చంద్రశేఖర్ ని పవన్ కళ్యాణ్ ఆప్యాయంగా పలకరించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కూటమి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆదేశించారు.కార్యక్రమంలోజనసేనపార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.